# మహాత్ముడు బతికి ఉంటే .....!!!
# ఈ అప్రజాస్వామిక చర్యలకు ఆయన గుండె పగిలేది

## - పరిటాల శ్రీరామ్ ఆవేదన




దీక్షా శిబిరంలో పరిటాల శ్రీరామ్‌తో పాటు టిడిపి నాయకులు,గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న పరిటాల శ్రీరామ్

**ధర్మవరం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

రాష్ట్రంలో అప్రజాస్వామిక చర్యలు అమలు అవుతున్న ఈ తరుణంలో మహాత్ముడు బతికి ఉంటే ఆయన గుండె పగిలి ఈరోజు నిజంగా మరణించేవాడని పరిటాల శ్రీరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పాలకుల కోసమేనా తాను స్వాతంత్ర్యం తెచ్చినది, ఇందుకోసమా ప్రాణత్యాగాలు చేసింది.. దీనికోసమా జైలుకు వెళ్ళింది.... స్వాతంత్ర్య పోరాటం చేసింది.... ఇలాంటి పాలన కోసమా తాను బ్రిటీష్ వారిని పారదోలింది.... తాను కన్నకలలు ఏమయ్యాయి.... అంటూ బాపూజీ మానసిక వేదన అనుభవించేవారని ఆయన వాపోయారు. అక్రమంగా అరెస్టు అయిన చంద్రబాబునాయుడు గాంధీ జయంతి సందర్భంగా జైలులో చేపట్టిన దీక్షకు సంఘీభావంగా సోమవారం పట్టణంలో పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిటాల శ్రీరామ్ నిరాహార దీక్ష చేపట్టారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దీక్షాశిబిరంలో ఆయన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరమూ గాంధీ మహాత్ముడు దేశానికి చేసిన సేవలను, త్యాగాలను, స్వాతంత్ర్య సాధన కోసం ఆయన చేసిన కృషిని నెమరువేసుకుని గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకునే వారమన్నారు. అయితే ఈ సారి రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకంవల్ల మానసిక వేదనతో జరుపుకోవలసి వచ్చిందని ఆయన వాపోయారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను లాక్కోవడంతో పాటు పౌరులకు ఇచ్చిన చట్టాలు దూరం చేస్తున్నారని, పౌర హక్కులకు భంగం కలిగిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సుపరిపాలనకోసం రూపొందించిన విధానాలు, పౌరుల సుభిక్షం కోసం తయారు చేసిన ప్రక్రియలు వ్యర్థమవుతున్నాయని, వాటికంటే కేవలం ఒక వ్యక్తి అనాలోచిత విధానాలే రాష్ట్రంలో రాజ్యమేలుతున్నాయని ఆయన వాపోయారు. రాజ్యాంగం పరిధిని దాటి ఒకరి స్వార్థపూరిత విధానాలే రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తోందని, పాలనాపరమైన విధివిధానాలు కనుచూపుమేరలో కనిపించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పాలకుల కోసమా మహాత్మా.... స్వాతంత్ర్యం తెచ్చింది అంటూ పౌరులు ప్రశ్నిస్తున్నారని ఆయన తెలిపారు. న్యాయసేవలో విధివిధానాలను పాటించకుండా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించినందుకు నిరసనగా రాష్ట్రంలో 'సత్యమేవ జయతే' పేరుతో న్యాయం కోరుతూ దీక్షలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అన్యాయపు చర్యలకు వ్యతిరేకంగా, చంద్రబాబుకు మద్దతుగా నిలుస్తున్న ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కమతం కాటమయ్య, వేణుగోపాల్‌రెడ్డి, ఫణికుమార్, పరిసే సుధాకర్, బీబీ, కేసిగాళ్ళ శ్రీనివాసులు, మహేష్‌చౌదరితో పాటు పెద్దసంఖ్యలో జనసేన, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీయిజం ఆచరణీయంన



గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బిజెపి నాయకులు

**ధర్మవరం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

గాంధీయిజం ఆచరణీయమని పలువురు పేర్కొన్నారు. మహాత్మ గాంధీ అనుసరించిన సత్యమేవ జయతే అనే నానుడిని ప్రపంచదేశాలు ఆచరిస్తున్నాయని తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులుఅర్పించారు. గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచర వర్గం మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిష్‌రాజు, అరవిందరెడ్డి, నారాయణస్వామి, దుస్సా కృష్ణ, రాప్తాటిరాము, గిరిధర్, నాగరాజు, గోపాల్‌క్రిష్ణ, లాయర్ దస్తగిరి, రామ్మూర్తినాయుడు, నబీరసూల్, హరి, సూర్యనారాయణరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి మహాత్ముడు చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సమరంలో ఆయన చేసిన కృషి అమోఘమన్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో :** స్థానిక సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మధు ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ గాంధీమహాత్ముని ఆశయాలు నెరవేర్చాలని కోరారు. రాష్ట్రంలో గాంధీజీ కలలుగన్న గ్రామస్వారాజ్యం ఎక్కడని ఆయన ప్రశ్నించారు.

# హింసతో గెలవలేనిది, అహింసతో గెలవవచ్చునని నిరూపించిన మహోన్నతుడు జాతిపిత



ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలలో ఎంపిడిఓ సాయిమనోహర్ తదితరులు

**బత్తలపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

హింసతో గెలవలేనిది, అహింసతో గెలవవచ్చునని నిరూపించి దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహోన్నతుడు జాతిపిత మహాత్మాగాంధీ అని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం జాతిపిత మహాత్మాగాంధీతో పాటు మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలు మండలంలోని పలు కార్యాలయాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్రం కోసం వారు పోరాడిన స్ఫూర్తిని కొనియాడారు. ప్రతి వ్యక్తి వారు చూపిన బాటలోనే నడచి దేశ ఔన్నత్యాన్ని పెంచాలన్నారు. ఈ వేడుకలలో ఎంపిపి బగ్గిరి త్రివేణి, జెడ్పిటిసి కోటి సుధ, ఎంపిడిఓ సాయిమనోహర్, సిఎస్‌డిటి శారద, వెటర్నరీ అసిస్టెంటు డైరెక్టర్ శ్రీనివాసులు, ఈఓఆర్డీ దివాకర్, మల్లికార్జున, చిన్న సూరి, బగ్గిరి బయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పోట్లమర్రి సచివాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలలో పాల్గొన్న ప్రజాప్రతనిదులు

# మనమిచ్చే ప్రతి రక్తపు బొట్టు ఇతరులకు ప్రాణాదారం

## జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ క్రిష్ణారెడ్డి



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి క్రిష్ణారెడ్డి

**బత్తలపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

నేటి రోజులలో ప్రజలు అనేక రకాల వ్యాదులలోనూ, ప్రమాదాలలోనూ రక్తం పోయి ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారని, అటువంటి వారికి మనమిచ్చే ప్రతి రక్తపు బొట్టూ వారికి ప్రాణాదారమవుతుందని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీటి ఆసుపత్రిలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి క్రిష్ణయ్య, జిల్లా ఎయిడ్స్, లెప్రసీ, క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ తిప్పయ్యల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతులను పురస్కరించుకుని స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వారు మాట్లాడుతూ రక్తదాన ప్రాముఖ్యతను వివరించారు దాదాపు 20మంది రక్తదాతల నుండి రక్తాన్ని సేకరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శర్మ, బ్లడ్‌బ్యాంక్ ఇంచార్జ్ కిషోర్, పిహెచ్‌సి డాక్టర్ రామక్రిష్ణ, ఎంఎల్‌హెచ్‌పి సునీత, రాజేష్, ఎరుకలప్ప, అజీజ్‌ఖాన్ తదతరులు పాల్గొన్నారు.



బ్లడ్‌బ్యాంక్ ఇంచార్జ్‌తో వివరాలు తీసుకుంటున్న జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి

# వైసీపీతో ప్రజలు విసిగిపోయారు



వైసీపీ నుంచి టిడిపిలోకి చేరుతున్న దృశ్యం

**రామగిరి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

వైసీపీతో ప్రజలు విసిగిపోయారని ఆ పార్టీకి చెందిన వారే వైసీపీ పాలన నచ్చక టీడీపీలోకిచేరుతున్నట్టు టీడీపీసీనియర్ నాయకులు ఎల్.నారాయణ చౌదరి తెలిపారు. సోమవారం గరిమేకలపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎంసిపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులు పలువురు టీడీపీలోకి చేరారు. లక్ష్మన్న,చిన్నక్క, నరసింహులు, ఎ.నరసింహులు, చంద్రకళ, నారాయణప్ప, గురుస్వామి అనిల్, వీరందరికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్న నాటికి ఇంకా చాలా మంది వైసీపీ నుంచి టిడిపిలోకి చేరేవారు ఉన్నారన్నారు. పార్టీలోకి చేరిన వారంతా కష్టపడి పని చేసే టీడీపీ గెలుపుకోసం కృషి చేయాలన్నారు. అందరూ ఐక్యమత్యంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, మాజీ సర్పంచు ముత్యాలు, మలువుల ఆంజినేయులు, ఆదినారాయణ, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న ఆరోగ్యంగా ఉండి త్వరగా బయటకు రావాలంటూ ప్రత్యేక పూజలు

**రామగిరి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



పూజలు చేసి దేవాలయం ఎదుట సంఘీభావం తెలుపుతున్న టీడీపీ సీనియర్ నాయకులు ఎల్.నారాయణచౌదరి, నాయకులు

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండి జైలు నుంచి త్వరగా విడుదల కావాలని సోవమారం గరిమేకలపల్లిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు ఎల్.నారాయణచౌదరి ఆధ్వర్యంలో మొదట గ్రామంలోని దేవాలయాల్లో పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. ప్రసిద్దిచెందిన వీర ఓబమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా ఎంపిపల్లి సమీపంలోని పోతలప్ప స్వామి దేవాలయంలో పూజలు చేసి 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు ఎల్.నారాయణచౌదరి మాట్లడతూ.. చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే తొలగిపోవాలని, ప్రభుత్వం చేసుత్ను కుట్రలు చేధించే మనోధైర్యం కలగాలని దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు సీఎం కావడం తథ్యమన్నారు. వైసీపీ నీతిమాలిన రాజకీయాలు మానుకోవాలని ప్రజలు వారికి తగిన విధంగా బుద్ది చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలోఎల్.నారాయణచౌదరి కుటుంబ సభ్యులతోపాటు మండల కన్వీనర్ సుధాకర్, మాజీ సర్పంచు ముత్యాలు, నాయకులు ఆదినారాయణ, వడ్డె వెంకటేష్, చలపతి, రాధాకృష్ణ పాల్గొన్నారు.



పోతలప్పస్వామి ఆలయంలో టెంకాయలు కొడుతున్న టిడిపి సీనియర్‌నాయకులు

# బ్లాక్ దుస్తులతో నిరసన

**అగళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

గాంధీ జయంతి రోజున జైల్లో ఉన్న మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నిరాహార దీక్ష చేస్తున్నారు. అదే విధంగా నారా భువనేశ్వరి, ఢిల్లీలో నారా లోకేష్, హైదరాబాద్‌లో జ్ఞానేశ్వర్ సంఘీభావ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా అగళి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నిరాహార దీక్షకు సంగీభావంగా ఎన్టీఆర్ విగ్రహం ముందు నల్ల కండువాలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే చంద్రబాబును విడుదల చేఆలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రాజన్న, జడ్పిటిసి ఉమేష్, వెంకటేష్; ఏటిఎం కరియన్న, ఉమేష్, వీరనాగప్పలతోపాటు కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, గురునాథ్, లింగరాజు, కెంచ యాదవ్, గ్యాస్ కరియన్న, రంగనాథ్, తిప్పేస్వామి, జయరామ్, నంజ, వీరేష్, ఎంజారప్ప, ప్రకాష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

# అధిష్టానం ఆదేశిస్తే పెనుకొండ ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం

## - ప్రజాసేవలో తరించాలన్నదే లక్ష్యం
## - వైసీపీ నాయకులు ఎస్.రమాకాంత్‌రెడ్డి



విలేకర్లతో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు రమాకాంత్‌రెడ్డి

**సోమందేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో వైకాపా అధిష్టానం ఆశీర్వదించి ఆదేశిస్తే పెనుకొండ ఎమ్మెల్యేగా పోటీ చేడానికి సిద్దంగా ఉన్నట్లు సీనియర్ నాయకులు ఎస్.రమాకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా పంచాయితీ కార్యాలయం ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం తన స్వగృహంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. పెనుకొండ నియోజకవర్గం బిసి రిజర్వ్‌గా ఉందన్నారు. తాను ఎవరికీ వ్యతిరేకిని కానని, అదే సమయంలో ఎవరికీ శత్రువు కాదని, ప్రజా సేవలో తరలించాలన్న లక్ష్యంతో వైకాపా తరుపున పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే వైసీపీ పార్టీ పెద్దలకు తన బయోడేటా అందించడం జరిగిందన్నారు. గతంలో 1970 సమయంలో తన తండ్రి ఎస్.నారాయాణరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పెనుకొండ ప్రాంతంలో నిస్వార్థంగా పని చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన అడుగు జాడల్లో ప్రజలకు సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఎన్నికలకు సమాయత్తం కావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ వైనాట్ 175 నినాదాన్ని ప్రజల్లోకి బలంగా ముందకు తీసుకెళ్తామని త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పర్యటించడం జరుగుతోందన్నారు. అన్ని వర్గాలను కలుపుకుని అందరి ఆశీస్సులతో ముందుకెళ్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పోటీ చేసే అవకాశం ఉందని, తాను టికెట్టు ఆశించడంలో తప్పేమీ లేదన్నారు. కార్యక్రమంలో సోమందేపల్లి సర్పంచు గంగాదేవి నరసింహమూర్తి, సాదరి శ్రీనివాసులు, మరికొందరు ఉన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు వినూత్న నిరసన

## - శిరోముండనం చేయించుకుని నిరసన తెలియజేస్తున్న టీడీపీ నాయకులు



చంద్రబాబు అరెస్టుకు నిరసనగా శిరో ముండనం చేయించుకున్న నాయకులు

**అగళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేసి జైల్లో పెట్టినందుకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వినూత్నంగా సోమవారం నిరసన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అగళి మండల మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ డీలర్ రాజన్న ఏటిఎం కరియన్న, వెంకటేష్, ఉమేష్, వీరనాగప్ప(మూడ) అనే నాయకులు ఎన్టీఆర్ విగ్రహం ముందు శిరోముండనం చేయించుకుని నిరసన వ్యక్తం చేశారు. సీఎం జగన్ డౌన్‌డౌన్ అంటూ తన నిరసనను తెలియజేశారు. విజనున్న నాయకున్ని ప్రిజన్‌కు వెళ్లిన జగన్ చంద్రబాబును జైల్లో కూర్చో బెట్టారని, బిల్ క్లింటన్, బిల్‌గేట్స్ లాంటి వారిని రాష్ట్రానికి రప్పించి అభివృద్ధి చేస్తే విధ్వంసంతో పాలన మొదలు పెట్టి, పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు విధ్వంస పాలనను కొనసాగిస్తున్నారని, ఏ వర్గం ప్రజలు వీరి పాలనను మెచ్చుకోరని, ప్రతి రోజు హింస, దౌర్జన్యం, కబ్జా, అవినీతి అవకతవకలు, దాడులు, గంజాయి అమ్మకాలు, ఉన్న ఆస్తులను కుదవపెట్టడం, కబ్జా చేయడం, అప్పులు చేసి, బటన్ నొక్కడం మినహా అభివృద్ధి అనేది రాష్ట్రంలో కానరావడం లేదని, మిగతా రాష్ట్రాలను చూస్తే అభివృద్ధిలో దూసుకుపోతుంటే జగన్ పాలనలో దౌర్జన్యం, హింస, దాడులతో రాష్ట్రం దద్దరిల్లిపోతోందని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే వారి గొంతును నొక్కుతున్నారని, సాక్షాత్తు 45 ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని రాజకీయ నాయకునిగా ఉన్న చంద్రబాబుపై కేసులు పెట్టి జైల్లో పెట్టారని, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, గురునాథ్, లింగరాజు, కెంచు యాదవ్, గ్యాస్ కరియన్న, రంగనాథ్, తిప్పేస్వామి, జయరామ్, నంజ, వీరేష్, ఎంజారప్ప, ప్రకాష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నారా భువనేశ్వరికి సంఘీభావంగా సత్యమేవ జయతే దీక్ష



సత్యమేవ జయతి దీక్షలో టీడీపీ నేతలు

**పెనుకొండ, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తనను నిర్బంధించిన రాజమండ్రి సెంట్రల్ జైల్లో, ఆయన సతీమణి భువనేశ్వరి రాజమహేంద్రవరంలో చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు సంఘీభావంగా బికె.పార్థసారది ఆధ్వర్యంలో సత్యమేవ జయతే దీక్ష సోమవారం చేపట్టారు. గాంధీ జయంతి సందర్భంగాపట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులు అర్పించి 20వ రోజు దీక్ష చేపట్టారు. జాతీయ జెండాను చేతబట్టి సత్యమేవ జయతే దీక్షను మొదలు పెట్టారు. జనసేన, సిపిఐ పార్టీ నాయకులు, గీత కార్మికులు సంఘీభావం తెలిపారు. ముని వెంకట్రాముడు, కేశవయ్య, చిన్నప్పయ్య, గిరిధర్‌గౌడ్, జివిపి నాయుడు, రాంపురం సర్పంచు శ్రీనివాసులు, లక్ష్మినారాయణరెడ్డి, రఘువీరాచౌదరి, సుబ్బరత్నమ్మ, అనసూయమ్మ, రాణి, టిడిపి అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న ఈడిగ కులస్తులు

# చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

## - మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



గాంధీ విగ్రహం ముందు నిరసన చేపట్టిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తివేయాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి డిమాండ్ చేశారు. మడకశిర పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో ఉన్నటువంటి గాంధీ విగ్రహం ముందు తేదేపా నాయకులు, కార్యకర్తలు, కళ్లకు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం, నిరసన కార్యక్రమంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 370 కోట్లు వెచ్చించి 2 లక్షల 13వేల మందికి శిక్షణ ఇచ్చి 72వేల మందికి ఉపాధి కల్పించిన చంద్రబాబు 118 కోట్ల అవినీతికి పాల్పడ్డారు అని అక్రమ కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు సభలకు వస్తున్న ప్రజాస్పందన, అపూర్వ ఆదరణ, లోకేష్ పాదయాత్ర విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేని సిఎం జగన్ ఎటువంటి ఆధారాలు లేకుండా ఎఫ్‌ఐఆర్‌లో పేరు లేకున్నా అక్రమంగాచంద్రబాబును అరెస్టు చేశారన్నారు. నీతి నిజాయితీతో ప్రజాస్వామ్య పాలన చేసిన 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా ఇరికించిన ఈ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన అధ్వానంగా ఉందంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, టిడిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, పట్టణ మండల కన్వీనర్లు మనోహర్, లక్ష్మినారాయణ, దాసిరెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్స్ సన్నిరప్ప, కార్యదర్శి పుల్లయ్యచౌదరి, తెలుగుయువత నాయకుడు తిమ్మరాజు, బేగార్లపల్లి రవి, డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, మల్లికార్జున, కౌన్సిలర్లు ఉమాశంకర్, శీనప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సత్యమేవ జయతే..

## - ఢిల్లీలో లోకేష్ నిరాహార దీక్షలో సవిత

**పెనుకొండ, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



దీక్ష చేస్తున్న నారా లోకేష్‌తో టీడీపీ నేతలు సవిత తదితరులు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరంకుశ విధానాలను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా చంద్రబాబునాయుడు రాజమండ్రి జైల్లో నిరాహార దీక్షకు మద్దతుగా సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఢిల్లీలోని ఎంపి కనకమేడల రవీంద్ర నివాసంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో సవిత పాల్గొని మద్దతుగా సంఘీభావం తెలిపారు. ప్రపంచానికి అహింస, సత్యగ్రహ సిద్ధాంతాలను అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి లోకేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దీక్ష చేపట్టారు. తెలుగుదేశం పార్టీ ఎంపిలు, మాజీ ఎంపిలు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# మేజర్ పంచాయితీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.

## - సర్పంచు గంగాదేవి నరసింహమూర్తి



గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచు గంగాదేవి, నరసింహమూర్తి

**సోమందేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మేజర్ పంచాయితీ అభివృద్ధికి అన్ని విధాలా తోడ్పాటునందిస్తూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడవే లక్ష్యంగా పని చేస్తున్నట్లు సోమందేపల్లి సర్పంచు గంగాదేవి నరసింహమూర్తి పేర్కొన్నారు. అక్టోబర్ 2 గంధీ జయంతి సందర్భంగా ప ంచాయితీ కార్యాలయంలో గ్రామ సభనుఏర్పాటుచేశారు. ఈసందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సభలో సర్పంచు మాట్లాడుతూ.. పంచాయితీపరిధిలో ముఖ్యంగా పారిశుద్యం, వీధి దీపాలు, సిసిరోడ్లు, తాగునీటి సరఫరా వంటి విషయాల్లో ఒక లక్ష్యంతో పనిచేస్తూ పోతున్నామని గుర్తుచేశారు. ఏళ్లతరబడి పంచాయితీలోతిష్టవేసిన సమస్యలను తమ రెండేళ్లపరిపాలనలో పరిష్కరించడానికి తీవ్రంగా ప్రయత్ని స్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు ప్రభుత్వం పంచాయితీ అభివృద్ధికి ప్రజలబాగోకుకోసం చేపట్టిన పలు కార్యక్రమాలను కూలంకుశంగా వివరించారు. ముఖ్యంగా ఉపాధిహామీ కార్యక్రమంలో చేకూరేలబ్ది అదేవిధంగా ఇళ్లనిర్మాణంలో చేకూరుతున్నలబ్ది, నవరత్నాల ఆధ్వర్యంలో అన్ని వర్గాల వారికి అందుతున్న వివిధ సంక్షేమ ఫలాల అభివృద్దిని ప్రజల ముందుకు తీసుకెళ్లడం జరిగింది. కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, ఈఓఆర్డినాగరాజునాయక్,నాయకులు రమాకాంత్‌రెడ్డి,నరసింహమూర్తిలతోపాటు పలువురుఅధికారులు,నాయకులు పాల్గొన్నారు.

**ప్రోటోకాల్ పాటించలేదంటూ అధికారులపై ఉపసర్పంచు ధ్వజం :** పంచాయితీ ఆవరణంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో అధికారులు కనీసం మర్యాద లేకుండా నాయకులపట్ల వివక్షత చూపుతూ ప్రోటోకాల్ పాటించడం లేదని ఉపసర్పంచు వేణు అధికారులపై మండి పడ్డారు.సంబంధం లేని వ్యక్తులను సభ వేదికపై ఉంచారని, అదే పరిస్థితుల్లో మండల జడ్పిటిసికి కానీ, ఎంపిపికి కానీ, తనకు కానీ సమాచారం ఇవ్వకుండా కుర్చీలు వేయకుండా అవమాన కర రీతిలో వ్యవహారించడంపై ఆగ్రహించారు. ఈ విషయమై అధికారులు మాట్లాడుతూ.. పొరపాటు జరిగిన విషయం వాస్తవమని ఇంకోసారి ఈ విధంగా జరగకుండా చూస్తామన్నారు.

## పుప్పాలలో ఎన్ఐఏ సోదాలు



ఎన్ఐఏ అధికారులు గుర్తించిన విప్లవ సాహిత్యం

**యాడికి(తాడిపత్రి),అక్టోబరు2, ప్రభాతవార్త**

యాడికి మండల పరిధిలోని పుప్పాలలో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) బృందం సోమవారం సోదాలు నిర్వహించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో చేపట్టిన విస్తృత సోదాల్లో భాగంగా పుప్పాల గ్రామానికి చెందిన వెంకట నరసయ్య గతంలో విప్లవ పార్టీలతో సంబంధాలు కలిగి ఉన్నాడనే సమాచారం మేరకు ఎన్ఐఏ అధికారులు విచారణ చేపట్టారు. ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలానికి చెందిన జంగల కోటేశ్వరరావు స్థాపించిన ప్రజా కళామండలి అనే సంస్థలో 2016లో చేరిన వెంకట నరసయ్య ప్రజలను చైతన్యపరుస్తూ అనంతపురం జిల్లా ఆర్గనైజర్‌గా పనిచేశాడనే అభియోగాలున్నట్లు సమాచారం. ప్రజా హక్కుల సంఘాల పిలుపు మేరకు గాయకునిగా తన సేవలందిస్తున్నట్లు సమాచారమందుకున్న ఎన్ఐఏ అధికారులు వాస్తవ పరిస్థితిని తెలుసుకోవడానికి వచ్చినట్లు తెలుస్తోంది. వెంకట నరసయ్య నక్సల్‌బరిలో డిప్యూటీ కమాండర్ స్థాయిలో పనిచేసినట్లు కూడా అధికారుల వద్ద సమాచారం ఉన్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. అయితే వెంకట నరసయ్య వద్ద విప్లవ సాహిత్యం మినహా ఎలాంటి అనుమానించదగ్గ వస్తులు కనిపించలేదని విశ్వసనీయ సమాచారం.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

**పుట్లూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛతయే సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని కందికాపుల గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులను ఆ గ్రామ సర్పంచు శివరామయ్య శాలువాలతో సన్మానించారు. అనంతరం వారికి నిత్యావసరసరుకులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రం చేస్తూ ఎనలేని సేవలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్య క్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత కంటివైద్యశిబిరం



వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని మండలంలోని రాయలచెరువు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం లయన్స్, లియోక్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు ఉచిత కంటివైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రిల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ వారు ఇలాంటి సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం లయన్స్, లియో క్లబ్ సేవలను ఆయన కొనియాడారు. ఈ వైద్యశిబిరంలో దాదాపు 170 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 71 మందిని శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేసినట్లు అధ్యక్షులు రవికుమార్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన వారిని బెంగుళూరుకు బస్సులో తీసుకెళ్లి శస్త్ర చికిత్సలు నిర్వహించిన అనంతరం వారిని తిరిగి తీసుకరావడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో లయన్స్, లియోక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులకు ఘనసన్మానం



సేవకులను సన్మానిస్తున్న దృశ్యం

**యాడికి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మండలంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులను గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం యాడికి విశాలాక్షి ఖాదీ శిల్క్ గ్రామీణ సంస్థ ఘనంగా సత్కరించింది. ఎవరూలేని అనాధలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ నిరుపేదలకు దాతల సహకారంతో తమవంతుగా సేవలందిస్తున్న ఫౌండేషన్ సభ్యులను శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందచేశారు. ఇందులో భాగంగా విశాలాక్షి ఖాదీ గ్రామీణ సేవా సంస్థ దాదాపు 500 మందికి అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుండా నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు

**యాడికి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



గాంధీజీ, శాస్త్రిల గురించి వివరిస్తున్న ఉపాధ్యాయులు

మండల కేంద్రంలో సోమవారం లియో, విజన్, చౌడేశ్వరి ఖాదీశిల్క్ సంస్థల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు దేశానికి చేసిన సేవలు, గొప్పతనం గురించి తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసాచారి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చౌడేశ్వరి ఖాదీ సంస్థ రఘు, హరి, బాలకృష్ణ, లియోక్లబ్ సభ్యులు కుమారస్వామి, నరేష్, యువరాజ్, కార్తీక్, శివహరి, విజన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం చౌడేశ్వరి ఖాదీ సంస్థ వారు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## నేడు గడపగడపకు మన ప్రభుత్వం

**పుట్లూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మండలంలోని చెర్లోపల్లి, దోసలేడు, ఓబులాపురం గ్రామాల్లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ యోగానందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు, ఆయా సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు తప్పకుండా హాజరు కావాలని ఆయన తెలియచేశారు. అదేవిధంగా చెరోపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డిలు ప్రారంభిస్తారని ఆయన తెలియచేశారు.

## ఎమ్మెల్యే చొరవతో సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ



సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందచేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

**యల్లనూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన ఎం.లక్ష్మీ అనే మహిళకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కును సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అందచేశారు. బుక్కాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వెళ్లిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి ఎం.లక్ష్మీ తన భర్త ఎం.రవికుమార్ గుండెపోటుతో మృతి చెందారని తమ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని తమను ఆదుకోవాలని విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 2 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దంపతులకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులు సురక్షితంగా తిరిగి రావాలి

**యల్లనూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



మక్కా యాత్రకు వెళుతున్న వారితో ఆలూరు సాంబశివారెడ్డి

మక్కా యాత్రకు వెళుతున్న ముస్లిం సోదరుల ప్రయాణం సురక్షితంగా జరగాలని రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. ఉమ్రా యాత్రకు వెళుతున్న సందర్భంగా యల్లనూరు మండల కేంద్రంలోని అచ్చుకట్ల వీధిలోని పీర్ల చావిడి వద్ద సోమవారం ఏర్పాటు చేసిన ముస్లిం సోదరుల ప్రార్థనల్లో ముఖ్యఅతిథిగా ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొన్నారు. ఈ యాత్రకు దాదాపు 38 మంది ముస్లిం సోదరులు వెళ్లనున్నారు. అనంతరం ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ అందరూ మక్కా యాత్ర ముగించుకుని సురక్షితంగా ఇళ్లకు తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, మైనార్టీ నాయకులు చాంద్‌బాష, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు ప్రతిఒక్కరు అలవర్చుకోవాలి

-కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

మహాత్మాగాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని గాంధీసర్కిల్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. ఆయన సిద్ధాంతాలు, నడవడికలు స్ఫూర్తిగా తీసుకుని నడుచుకుంటే భవిష్యత్తులో ఎంతో మహోన్నత వ్యక్తులుగా ఎదుగుతారన్నారు. ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో పయనించాలన్నారు. శాంతి, అహింస, సత్యాగ్రహంతో మహాత్మాగాంధీజీ భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కోనఉప్పలపాడులో గ్రామసభ



గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మండలంలోని కోనఉప్పలపాడులోని సచివాలయంలో సర్పంచు రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. సభలో గ్రామానికి సంబంధించి వసతులు, మౌళిక సదుపాయాల ఏర్పాటు, పలు అభివృద్ధి పనులు, ఇతర అంశాలపై చర్చించి తీర్మాణం చేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాము, ఎన్ఆర్ఈజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ నర్సోజిరావు, సచివాలయం సిబ్బంది, వార్డు మెంబర్లు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భవ్యశ్రీ మృతికి వడ్డెర్ల ఆధ్వర్యంలో శాంతిర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలో సోమవారం చిత్తూరు జిల్లాలో వడ్డెర ముద్దుబిడ్డ భవ్యశ్రీ మృతికి సంతాపంగా వడ్డెర కార్మిక సోదరులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ కిరాతకంగా భవ్యశ్రీని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు శివ, శ్రీనివాసులు, రంగస్వామి, వెంకటనారాయణ, శివకుమార్ పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో గాంధీ జయంతి వేడుకలు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి కార్యదర్శి పి.రమ, గాంధీ, శాస్త్రి చిత్రటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఎల్.ఎం.మోహన్‌రెడ్డి సిబ్బంది వి.సుబ్బ రత్నమ్మ, శివశంకర్ ప్రసాద్, కమ్మన్న, శ్రీనివాసులు, రవికుమార్‌నాయుడు, ప్రతాప్, రామాంజినేయులు, ఇంతియాజ్ అహ్మద్, వీరన్నారాయనరెడ్డి, వెంకటలక్ష్మి, మల్లికార్జున, కావేరి కాజా, బాషా, నాగమణి, శిరీష, ఉజ్జినేశ్వరి, గంగాధర్, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## గాంధీ మార్గాన్ని గుర్తు చేసుకుని జగన్ పద్ధతి మార్చుకోవాలి

- మహనీయుని జయంతి రోజునే సత్యగ్రహ దీక్ష చేపట్టాల్సిరావడం శోచనీయం
- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్



మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ మార్గాన్ని గుర్తు చేసుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పద్ధతి మార్చుకోవాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగాసోమవారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహనీయుడు గాంధీజీ భారతీయులకు అహింసా విధానం, సత్యగ్రహం దారి చూపారని, ఈ రోజు జీవన విధానంలో పాటించాల్సిన అంశాలన్నారు. 70 ఏళ్ల స్వాతంత్ర్యం వచ్చిన భారతావనిలో వారిని ఒక్కసారిగా గాంధీ మార్గాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆకృత్యాలకు వ్యతిరేకంగా నిరసనగా మరొక్కసారి గాంధీ మార్గాన్ని ఎంచుకుని అహింసంగా, శాంతియుతంగా 23 రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏదైతే మహాత్మ చూపినాడో పోరాటం, సత్యగ్రహం, అహింస వాదం అనేది అదే సిద్ధాంతాన్ని పాటించాల్సిన అవసరం ఆయన జయంతి రోజునే సత్యగ్రహ దీక్ష చేపట్టాల్సి రావడం టీడీపీ శ్రేణులు తెలుగు ప్రజలకు రావడం శోచనీయమన్నారు. ఇటువంటి పరిపాలకులు ఎవరైతే జగన్ ఉన్నాడో.. ఈ రోజున గాంధేయ మార్గం ఒక్కసారి ఆలోచన చేసుకుని ఏ స్ఫూర్తితో పోరాటం చేసి స్వాతంత్ర్యం తెచ్చారో ఆ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం పాలకునికి ఉంటుందని ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం రాజకీయాల్లో ఉన్న ఎవరైనా పాటించాల్సిందే అన్నారు. ఈ విషయాలను మర్చిపోయిన జగన్‌కు చెప్పేది ఒక్కటే గాంధీ మార్గాలను గుర్తుచేసుకుని పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ మెమోరియల్ టోర్నీ విజేత కొండకమర్ల

- గ్రామణ ప్రాంత యువతలో క్రీడాస్పూర్తిని నింపేందుకే క్రికెట్ పోటీలు
- వైసిపి యువనాయకులు కొత్తకోట చక్రధర్‌రెడ్డి





గాంధీజీకి నివాళులు అర్పిస్తున్న చక్రధర్‌రెడ్డి, ఫైనల్ విజేతతో చక్రధర్‌రెడ్డి

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ మండల స్థాయి ఫైనల్ పోరులో కొండకమర్ల జట్టు విజేతగా నిలిచినట్లు వైసిపి యువనాయకులు, కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి తనయుడు స్పాన్సర్ కొత్తకోట చక్రధర్‌రెడ్డి తెలిపారు. గాంధీజయంతి సందర్భంగా సోమవారం స్థానిక వైఎస్సార్ సర్కిల్ సమీపంలోని మైదానంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కొండకమర్ల జట్టు టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 16 ఓవర్లలో 131 పరుగులకు ఆలౌవుట్ అయింది. అనంతరం బ్యాటింగ్ దిగిన బాబ్జాన్ లెవెన్స్ జట్టు 14.5 ఓవర్లు ఆడి 56 పరుగులు చేసి ఘోర పరాభవం పొందింది. ఈ సందర్భంగా చక్రధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగిన ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు పుట్టపర్తి నియోజవకర్గ వైసిపి మాజీ సమన్వయకర్త, సిఈసీ సభ్యులు డాక్టర్ కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్సార్ మెమోరియల్ టోర్నీ ప్రారంభించామన్నారు. అనంతరం ఫైనల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కొండకమర్ల జట్టు సభ్యులను అభినందించారు. మండల స్థాయి క్రికెట్ విన్నర్, రన్నర్ జట్లు పుట్టపర్తిలో జరిగే వేరే మండల జట్లతో తపలపడతారన్నారు. ఫైనల్ విజేత కొండకమర్ల జట్టుకు రూ 15వేలు, రన్నరప్‌గా నిలిచిన బాబ్జాన్ జట్టు సభ్యులకు రూ 10 వేలు నియోజవకర్గ స్థాయి టోర్నీ ఫైనల్ రోజున ప్రోత్సాహక బహుమతులు అందచేస్తామన్నారు. నియోజకవర్గ స్థాయి పోటీల్లో విజేతగా నిలిచిన జట్టుకు రూ 75వేలు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు 40 వేలు ప్రోత్సాహక నగదు బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు మోహన్‌రెడ్డి, వీర, వినయ్‌రెడ్డి, శ్రీనివాసులు, శ్రవణ్, హరి, సురేంద్ర, డీలర్ చెన్నుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 2, ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న ఎంపిపి

మహాత్మా గాంధీ, జాతిపిత 154వ జయంతిని పురస్కరించుకుని సోమవారం ప్రభుత్వం కార్యాలయాలు, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపి పర్వీన్‌భాను, మండల అగ్రిబోర్డు సలహాదారు లక్ష్మిరెడ్డి, సీనియర్ సహాయకులు గజ్జల శ్రీనివాసరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వైసిపి నాయకులు తుమ్మల బాబా, మల్లూరి క్రిష్ణారెడ్డి గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ నాగేంద్ర, వీఆర్ఓలు గాంధీజి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల మహబూబ్ బాష, కన్వీనర్ రామాంజినేయులు, ఎరికె కిష్టప్ప, రెడ్డెప్ప, ఇర్ఫాన్ బాషలు జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆహింస, శాంతి అనే ఆయుధాలతో భారతేదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకవచ్చారన్నారు. కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మహాత్మా గాంధీ 154వ జయంతి శుభ సందర్భంగా గాంధీ బజార్ తాడిపత్రి బస్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహానికి శ్రీ వేంకటేశ్వర భజనమండలి అధ్యక్షులు ఈరంటి రమణ, సిరిపూటి రమేష్, రాజారాఘవేంద్ర, వెంకటస్వామి, చంద్రమౌలి, ప్రసాద్, సురేష్, బాలాజీ, కమిటీ సభ్యులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను తెలియపర్చారు.

## నేడు నూతన తారు రోడ్డు ప్రారంభోత్సవం

**గాండ్లపెంట,అక్టోబర్ 2,ప్రభాతవార్త**

గాండ్లపెంట మండలం దేవరపల్లి నుండి సాధులవాడ్లపల్లి వరకు నూతనంగా నిర్మంచిన తారు రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. కావున ఎంపిపిలు,జడ్పిటిసిలు,వైస్ ఎంపిపిలు,ఎంపిటిసిలు,కో-అప్షన్ సభ్యులు,సర్పంచ్‌లు,మండల కన్వీనర్లు, జెసిఎస్ ఇన్‌చార్జ్‌లు,వివిధ శాఖల చైర్మన్‌లు.డైరెక్టర్లు,పోలింగ్ భూత్ మేనేజర్లు,సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, సంబంధిత అధికారులు,వైసిపి నాయకులుచకార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

## ఎమ్మెల్యేగా గెలిపిస్తే కదిరి రూపురేఖలు మార్చేస్తా..

- కంటి ఆపరేషన్లలో డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే కోటి రూపాయలు ఇస్తా..
-చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి చేస్తా..
- ముందస్తుగానే బాండు పేపర్లపై సంతకాలు చేసిన వజ్ర కుటుంబం
- వజ్రఫౌండేషన్ వ్యవస్థాపకులు వజ్ర భాస్కర్‌రెడ్డి



బాండు పేపర్లపై సంతకాలు చేస్తున్న వజ్ర కుటుంబ సభ్యులు

**కదిరి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

గత 14 సంవత్సరాలుగా నిశ్వార్థంగా తనవంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే కదిరి రూపురేఖలు మార్చేస్తానని బిజెపి, మాజీ జిల్లా అధ్యక్షులు వజ్రఫౌండేషన్ అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని దత్త ఫంక్షన్ హాల్‌లో ఎల్ఐసి అధికారులు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆస్తులకు సంబంధించిన వివరాలను తెలుపుతూ అందరి సమక్షంలో బాండ్ల పేపర్లపై 14 కోట్లు విలువ చేసే ఆస్తుల వివరాలను చూపుతూ ఆయనతోపాటు కుటుంబ సభ్యులు సంతకాలు చేసి పెద్ద మనుషుల సమక్షంలో లాకర్‌లో ఉంచారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ మొత్తాన్ని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఖర్చు చేస్తానని, అందరి సమక్షంలో తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహజంచడానికి సిద్ధంగా ఉన్నామని అందుకు తగ్గ ప్రణాళికలు రూపొందించామన్నారు. కొంత మంది గిట్టని వారు ఉచిత కంటి ఆపరేషన్‌లో డబ్బులు తీసుకున్నట్లు ప్రచారంచేస్తున్నారని, ఎవరైనా నిరూపిస్తే కోటి రూపాయలు ఇస్తానని తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే విధంగానియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న తపన తనలో ఉందని కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అవకాశం కల్పిస్తే 50 ఏళ్ల అభివృద్ధిని చేసి చూపిస్తానన్నారు. అనంతరం వజ్ర భాస్కర్‌రెడ్డి దంపతులను ఎల్ఐసి అధికారులు, ఏజెంట్లు, ఘనంగా సత్కరించారు.

## నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కె.బలరామ్

**అమడగూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



ఎస్ఐ కె.బలరామ్

అమడగూరు మండల నూతన ఎస్ఐగా కె.బలరామ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకటనారాయణ గాండ్లపెంటకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నూతన ఎస్ఐగా కె.బలరాం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటానన్నారు. మండలంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా కర్ణాటక మద్యం విక్రయించినా, తరలించినా వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపుతామని ఎస్ఐ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ ధనంజయ, పోలీసు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా విష్ణువర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**అమడగూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



కేక్ తినిపిస్తున్న దృశ్యం

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమగట్ట విష్ణువర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం శ్రీమాతశ్రీ వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వృద్ధులకు పాలు, బ్రెడ్లు, భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిల్డింగ్ సెల్ కో కన్వీనర్ గొడ్డిండ్ల వెంకటేష్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు హసపురం చంటి, ఎస్‌సి మోర్చా అధ్యక్షులు హరినాయక్, కిసాన్‌మోర్చా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్, కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి గంగులప్ప, జిల్లా కార్యవర్గసభ్యులు రెడ్డప్పరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సుభద్రమ్మ, మాతృశ్రీ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి, వృద్ధులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి రాజారెడ్డికి పితృవియోగం

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 2, ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న పల్లె

మండలంలోని కొండకమర్ల పంచాయితీ చెరువుమెనెప్పగారి పల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్, మాజీ ఎంపిటిసి రాజారెడ్డికి పితృవియోగం చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి సోమవారం స్వగ్రామానికి చేరుకుని నాగిరెడ్డిగారి గంగిరెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పల్లె వెంట టిడిపి నాయకులు రామాంజినేయులు, జాకీర్ అహమ్మద్, కొండే ఈశ్వరయ్య, ఇర్షాద్, ఆంజనేయులు, శంకరయ్య, జయచంద్రారెడ్డి, పందిపోటు శంకర తదితరులు ఉన్నారు.

## నిరసన దీక్షకు టిఎన్ఎస్ఎఫ్ నేత సంఘీభావం



నిరసన దీక్షలో మాజీ మంత్రి పరిటాల సునీతతో లచ్చి

**అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో**

సత్యమేవ జయతి అంటూ నారా భువనేశ్వరి, నారా లోకేష్‌బాబు చేపట్టిన దీక్షకుమద్దతుగా మాజీ మంత్రి పరిటాలసునీత సోమవారం నిర్వహించిన దీక్షలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లచ్చి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేవలం కక్షపూర్తిమైన పాలనతో పరిపాలిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాలు వల్ల సుదీర్ఘకాలంగా ముఖ్యమంత్రిగా ప్రతిపక్ష నాయకునిగా ఒక విజనున్న నాయకుడిగా పేరొందిన నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపడం చాలా దారుణం అన్నారు.

## పప్పుశనగ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

**పుట్లూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మండలంలోని నల్లరేగడి భూములు వున్న రైతులు పప్పుశనగ కోసం ఆయా ఆర్‌బికె కేంద్రాల్లో మంగళవారం నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కాత్యాయిని తెలిపారు. పప్పుశనగ క్వింటా పూర్తి ధర 8,100 రూపాయలు కాగా సిబ్సిడీ 3,240 రూపాయలను పోను రైతు 4,860 రూపాయలు చెల్లించాల్సి వుంటుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

